# విజ్ఞాన్స్ విద్యార్థుల అ'పూర్వ'కలయిక

- సందడిగా విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- ఒకేసారి 25 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు హాజరు
- దేశ విదేశాల నుంచి హాజరైన విద్యార్థులు

ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటంబ పరిస్థితుల వరకు పలకరింపులు... పులకరింతలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సందడికి వేదికయ్యింది. 1997 నుంచి 2022 విద్యాసంవత్సరంకు చెందిన 25 బ్యాచెస్ విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో శనివారం హైదరాబాద్‌లోని కొండాపురం నందు గల విజ్ఞాన్స్ వరల్డ్‌వన్ స్కూల్ ప్రాంగణంలో కలిసారు. రెండునర్ర దశాబ్ధాల అనంతరం కలిసిన వారంతా సందడిగా, సరదాగా గడిపారు. అలనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకున్నారు. ఎవరెక్కడ స్థిరపడ్డారో తెలియజేయడంతో పాటు మిత్రులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వీయ చిత్రాలు, బృంద చిత్రాలు దిగారు. యూనివర్సిటీలో చదివిన రోజులను గుర్తు చేసుకుని ప్రతిఒక్కరూ కొత్త అనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని తెలిపారు. జీవితంలో మీరందరూ వృత్తిపరంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు మరిన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. మీరందరు ఇచ్చిన సహకారంతో ప్రస్తుతం విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రముఖ విద్యాసంస్థలతో పోటీపడే స్థాయిలో నిలబడిందన్నారు. విద్యార్థులు ఎవరైనా బీటెక్‌తోనే ఆగిపోయింటే ఉన్నత చదువులైన మాస్టర్స్, పీహెచ్‌డీలు చేయాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థికి కృతజ్ఞతలు తెలియజేసారు. యూనివర్సిటీ ప్రారంభించిన మొదటి రోజుల్లో అనుమతులు లభించక ఇబ్బంది

పడుతున్నప్పటికీ... అనుమతులు తీసుకువస్తారనే నమ్మకం మా మీద ఉంచి చదువు కొనసాగించిన మొదటి బ్యాచ్ విద్యార్థులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అనతికాలంలోనే ప్రతిష్టాత్మకమైన నాక్ ఏ+ గ్రేడ్ , ఎన్ఐఆర్ఎఫ్‌లో 75వ ర్యాంక్, ఎన్‌బీఏ, క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో డైమండ్ రేటింగ్ వంటి అక్రిడిటేషన్లు సాధించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ కూచి, ప్రముఖ సినీ డైరక్టర్ అనిల్ రావిపూడి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.